# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...


తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 198 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 13 ఆగస్టు 2026

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

- దీనిపై హైకోర్టుకు సిట్ నివేదిక అందచేత
- ఈ అక్రమాలపై వైసిపిని గట్టిగా నిలదీయాలి
- మంత్రులతో భేటీలో సిఎం చంద్రబాబు



**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 12:** వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో ఇంత అన్యాయంగా జవాబపత్రాల ముల్యాంకనం ఎన్నడూ జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సిట్ సమర్పించిందని.. దీనిపై వైసీపీని నిలదీయాల్సిందే అని మంత్రులకు సూచించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం మధ్యాహ్నం లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం అన్నారు. మంత్రులు అందరూ సిట్ రిపోర్ట్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వైసీపీ నిర్వాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై అసెంబ్లీలో కూడా చర్చిద్దామన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు.

మిగతా2లో...



# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

## - ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 12:** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని

మిగతా2లో...



# మన వారసత్వంతో ఏనుగులు భాగస్వామ్యం

## ప్రపంచ ఏనుగుల దినోత్సవం సదర్భంగా పవన్ పోస్ట్

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 12:** ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు

మిగతా2లో...

# అసెంబ్లీకి రాకుండా జీతమంటే ఎలా ?

- సీట్లో ఉంటే హాజరు పడేలా చర్యలు
- స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టీకరణ



**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 12:** అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడం సరికాదని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఈ నెల 17న అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు స్పీకర్ తెలిపారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నిర్మాణాత్మక చర్చకు అవకాశం కల్పిస్తామన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు సభకు హాజరు కావడం, ప్రజల సమస్యలపై చర్చించడం మంచి పద్ధతని

మిగతా2లో...

# చర్చకు నేను సిద్ధం.. అన్ని ప్రశ్నలకూ సమాధానమిస్తా: అమిత్‌షా



**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 12:** పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం

మిగతా2లో...




# అసెంబ్లీ సమావేశాలకు వైసిపి దూరం

- మండలి సమావేశాలకు మాత్రం వస్తాం
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం
- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న బొత్స

# రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రండి

- డిఎస్సీపై అనుమానాలుంటే చర్చించండి
- ఐదేళ్లలో డిఎస్సీ నిర్వహించలేని వారు విమర్శలా..?
- నిరాధార ఆరోపణలతో ఆందోళన చేయడం సరికాదు
- వైఎస్ జగన్‌కు హోంమంత్రి అనిత సవాల్




**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 12:** మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్ ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఏపీ హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. అసెంబ్లీలో అన్ని అంశాలను చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా

మిగతా2లో...

# టాటా సన్స్ ఛైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

## - ఆరు నెలల ముందే తప్పకున్న చంద్రశేఖరన్



**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 12:** టాటా సన్స్ ఛైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ ఛైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్

మిగతా2లో...

# జింబాబ్వేలో ఘోర ప్రమాదం..

## - పడవ బోల్తాపడి 44 మంది దుర్మరణం



**హరారే:మన జనప్రగతి ఆగస్టు 12:** జింబాబ్వేలోని కరీబా సరస్సులో ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళున్న పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో సుమారు 44 మంది మృతి చెందారు. పలువురి జాడ గల్లంతైంది. 67 మందిని సహాయక సిబ్బంది కాపాడింది.

మిగతా2లో...

# చర్చకు నేను సిద్ధం.. అన్ని ప్రశ్నలకూ సమాధానమిస్తా: అమిత్‌షా

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంగా ఉందని అన్నారు. బుధవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లో కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు?. వాళ్లు చర్చ జరగడానికి అంగీకరించరు. దీన్ని బట్టి ఎవరు పారిపోతున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో 'కనిపించడం లేదు', 'పారిపోయారు' వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు.అమిత్‌షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'విద్యార్థులపై లాఠీచార్జ్ ఎవరు చేశారు. కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు. పార్లమెంట్ ముగిసే సమయానికి అమిత్‌షా డ్రామాలు ఆడుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

# అసెంబ్లీ సమావేశాలకు వైసిపి దూరం

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 12:** అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవ రావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటానికి సభ్యులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సమావేశ వివరాలను వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు తెలియజేశారు.. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బొత్స సత్యనారా యణ అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ఆధారాలున్నా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు ఈ అంశంపై పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వాన్ని చట్టసభలో నిలదీస్తామని తెలిపారు. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నా రు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోందని బొత్స ప్రశ్నించారు. అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి చంద్రబా బు, ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలకే పరిమితమైందని విమర్శలు చేసింది. ప్రజల సమస్యలు, ఉద్యోగుల ఇబ్బందులపై కూడా సమావేశాల్లో ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాయని, వారి సమస్యలపై కూడా పార్టీ తరఫున మాట్లాడతామని తెలిపారు. అసెంబ్లీలో ఉన్నవి రెండే పక్షాలు.. మూడోది లేదు కదా. అలాంటిది 40 శాతం ఓట్లు సాధించిన వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స ప్రశ్నించారు. ప్రజా తీర్పును గౌరవించకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని, అలాగని చట్టంలో ఉంటే డిస్క్వాలిఫై చేయాలని బొత్స కోరారు. రాజ్యాంగబద్ధంగానే పోరాడుతున్నాం. ఎక్కడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం లేదు. అయినా ప్రభుత్వాన్ని ఫేక్ పోలీసులతో నడిపిస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రానికి సీఎం కావడం మన ఖర్మ. అందరి తరఫున అడుగుతాం. అన్ని ఆధారాలు చూపిస్తాం. అన్ని విషయాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని బొత్స తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై నిరసనగా వైఎస్సార్‌సీపీ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా అదే నిర్ణయించింది. అయితే శాసన మండలి సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై పోరాడాలని నిర్ణయించింది. ఇక మండలిలో పార్టీ తరఫున డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

# రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో 'అధ్యక్షా' అనే అవకాశం కూడా వైకాపా ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్.. ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా బయట ఆరోపణలు చేయడమేంటని వైసీపీని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం అనంతరం వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై స్పందిస్తూ.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు శాసనసభలో తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించే బాధ్యత ఉందన్నారు. గతంలో శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి.. ఇప్పుడు అదే మండలికి తమ పార్టీ ప్రతినిధులను పంపుతున్నారు. మరోవైపు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలవడం ఎంత గొప్ప బాధ్యతో.. నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. జగన్‌తో పాటు గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలకు కూడా సభలో ప్రజల తరఫున మాట్లాడే అవకాశం ఉండాలని అన్నారు.ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హోంమంత్రి స్పష్టం చేశారు. రోడ్లపై ఆరోపణలు చేయడం కాదు. జగన్‌మోహన్‌రెడ్డికి ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి. వారి దగ్గర ఉన్న ఆధారాలను సభ ముందు ఉంచాలి. ప్రతి అంశంపై చర్చించి సమాధానం చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ కంటే గొప్ప ప్రజాస్వామ్య వేదిక మరొకటి లేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను హోంమంత్రి ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీని పూర్తి చేయలేకపోయిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని, నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధిత అధికారులు ఆధారాలతో వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని వైసీపీ పదేపదే డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు సృష్టించే ప్రయత్నమేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన తర్వాత అక్రమాలు జరిగాయని ఆరోపించడం విడ్డూరంగా ఉంది. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీకి వచ్చి చూపించండి. ప్రతి అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలన్నీ అక్రమమంటూ ఆరోపణలు చేయడం ద్వారా ప్రభుత్వం మీదనే కాకుండా, కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ప్రతిభపై కూడా అనుమానాలు కలిగిస్తున్నారని అనిత పేర్కొన్నారు. ఐదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ.. కుటుంబాలకు దూరంగా ఉండి కోచింగ్ తీసుకుని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఎంతోమంది అభ్యర్థులు కష్టపడి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన యువత ఇప్పుడు తమ భవిష్యత్తుపై భరోసాతో ముందుకు వెళ్తున్నారు. మొత్తం డీఎస్సీ నియామకాలే అక్రమమని మాట్లాడితే వారి కష్టాన్ని, ప్రతిభను, వారి కుటుంబాల ఆనందాన్ని అవమానించినట్లే కాదా? రాజకీయాల కోసం యువత మనోభావాలతో ఆడుకోవద్దు. నిందలు వేయడం, అలజడి సృష్టించడం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా చర్చించాలి. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రభుత్వం ప్రతి అంశంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను అడిగి తెలుసుకుని, పరిష్కారం సాధ్యమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వినతులు స్వీకరిస్తున్నారని హోంమంత్రి తెలిపారు. వినతి తీసుకోవడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ వ్యవహారంలో డబ్బులు కోల్పోయామని పేర్కొంటూ పలువురు బాధితులు హోంమంత్రిని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అనిత తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించిందని, వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.



## వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే దీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అగ్రెసివ్‌గా ముందుకు వెళదామని, వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా.. 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందని జగన్ చెప్పారని, ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్ముదులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

## మాజీ రాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## మన వారసత్వంతో ఏనుగులు భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వం లో ఏనుగులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, హనుమాన్ చొరవతో వన్యప్రాణుల రక్షణ రక్షణను మరింత సమర్థవంతంగా ముందు కు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్క్యూ మౌలిక వసతులు, సాంకే తికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు. ఏనుగులను కాపాడాలి.. అడవులను రక్షించాలి.. భవిష్యత్తు ను భద్రపరచాలి అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## అసెంబ్లీకి రాకుండా జీతమంటే ఎలా ?

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అయితే సభకు రాకుండానే జీతాలు తీసుకోవడం మాత్రం సరికాదన్నారు. ప్రజలు తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషిచేస్తారనే ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారు. అయితే ప్రజాప్రతినిధులు తమ బాధ్యతల ను విస్మరించి సభకు హాజరు కాకుండా జీతాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యంగా వైసీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకుండా బయట సంతకాలు చేసి వెళ్లిపోతున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్పీకర్ వ్యాఖ్యలు చేశారు. సభ్యుల హాజరును పారదర్శకంగా పర్యవేక్షించేందుకు వారి సీట్ల వద్ద కెమెరాలను ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే తన సీటులో ఉన్నప్పుడే సభకు హాజరైనట్లు పరిగణించే విధానాన్ని అమలు చేయబోతున్నాం' అని వెల్లడించారు. డీఎస్సీ అంశాన్ని అనవసరంగా వివాదం చేయడం సరికాదన్నారు. క్రీడాకోటా నియామకాలకు సంబంధించి వాస్తవాలను రికార్డుల పరిశీలన అనంతరం వెల్లడించాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్పోర్ట్స్ అంటే మాజీ మంత్రి రోజా కబడ్డీ ఆడినట్లా అని ఎద్దేవాచేశారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల మందే చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి.గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ చైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థలో స్టీల్, మోటర్స్, టీసీఎస్, ఇండియన్ హోటల్స్ ఉన్నాయి. ఎన్ చంద్రశేఖరన్ ఇప్పటి వరకు వీటికి చైర్మన్‌గా వ్యవహరించారు.

## జింబాబ్వేలో ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముడయిన టిక్కెట్ల ఆధారంగా ప్రమాద సమయంలో ఐదుగురు సిబ్బందితో సహా 114 మంది ప్రయాణిస్తున్నట్టు తెలిసిందని, టిక్కెట్ల ఏజ్‌కు దిగువనున్న పిల్లల సంఖ్య తెలియాల్సి ఉందని జింబాబ్వే ప్రొటక్షన్ యూనిట్ ఒక ప్రకటనలో తెలిపింది.కాగా, పడవ సామర్థ్యం 90 మందికే సరిపోతుందని, ఎక్కువ మందిని ఎక్కించుకోవలడం వల్ల ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నామని జాతీయ విపత్తుల నిర్వహణ ఏజెన్సీ తెలిపింది. ప్రస్తుతం గల్లంతైన ప్రయాణికుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ప్రమాదానికి స్పష్టమైన కారణాలు, గల్లంతైన వారి సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జింబాబ్వే-జాంబియా సరిహద్దులో కరీబా సరస్సు ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలు కరీబా పట్టణానికి వెళ్లేందుకు పడవలు ఉపయోగిస్తుంటారు.

## కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 12:** కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది.

# జాతీయ భావనతో కర్నూలులో సైకిల్ ర్యాలీ

- ఆగస్టు 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటా త్రివర్ణం
- మొక్కలు నాటుతూ దేశ సేవకు పిలుపు




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 12:–** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రీడాస్ఫూర్తి, శారీరక దారుఢ్యం (ఫిట్‌నెస్), బాధ్యతాయుత పౌరసత్వంపై అవగాహన కల్పించే లక్ష్యంతో యూత్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మరియు సెట్కూరు , కర్నూలు ఆధ్వర్యంలో బుధవారం కర్నూలులో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. ఏ. సిరి ఆదేశాల మేరకు, సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ , జిల్లా క్రీడల అధికారి భూపతి రావు మరియు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా అధికారి శ్రీ కార్తికేయ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సైకిల్ ర్యాలీలో యువత, క్రీడాకారులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాకాలను చేతబూని సైకిళ్లపై ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.ప్రతి ఇంటా త్రివర్ణం ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆగస్టు 13, 14, 15 తేదీల్లో ప్రతి పౌరుడు తమ ఇళ్లపై, వ్యాపార సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ఇతర సంస్థల వద్ద జాతీయ పతాకాన్ని గౌరవంగా ప్రదర్శించి దేశం పట్ల తమ దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు."ప్రతి ఇంటా త్రివర్ణం ప్రతి హృదయంలో దేశభక్తి" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.మొక్క నాటి దేశ భవిష్యత్తును కాపాడుదాం ఆగస్టు 14న ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## విద్యార్థులకు అర్థమయ్యేలాగా బోధన,మంచి పౌష్టికాహారం అందించాలి



**కర్నూలు బ్యూరో,వెల్దుర్తి మన జనప్రగతి ఆగస్టు 12:–** పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని,అర్థం అయ్యే లాగా విద్యార్థులకు బోధన చేయాలని, వారికి మంచి పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ పీఎం శ్రీ బాలికల పాఠశాల తనిఖీ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో వారికి అందుతున్న విద్యపై విద్యార్థులచే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు గణితం పై ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు, బోర్డు పై గణితం లెక్కలను వ్రాయించారు మరియు వారికి పరీక్షలలో వచ్చిన మార్కుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఉన్న మీరందరూ కష్టపడి చదివి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి అని,భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పదవుల లో పురోగతి సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, మీ తల్లిదండ్రులను గౌరవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉత్సాహపరిచారు.అనంతరం పాఠశాల అధ్యాపకులతో వారు అందిస్తున్న విద్యపై పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు సాంబారు చిక్కగా లేదని నాణ్యతగా లేదని గుర్తించి మంచి ఆహారాన్ని విద్యార్థులకు అందించ వలసిందిగా ఆదేశిస్తూ , ఇపుడు ఉన్న భోజనం నిర్వాహకులను మార్చవలసిందిగా ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు , సర్వ శిక్ష అభియాన్ ఏపీసి లోకరాజు ,ఆర్డిఓ సందీప్ కుమార్ ,వెలుదుర్తి తహసిల్దార్ వర్మ పాల్గొన్నారు.

# తక్కువ నీటితో పంటల సాగుకు పీఎండీఎస్ విధానం ప్రయోజనకరం




**కర్నూలు,మన జనప్రగతి ఆగస్టు 12: –** వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో పంటలను కాపాడుకునేందుకు పీఎండీఎస్ విధానం ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లిలో పీఎండీఎస్ విధానంలో విత్తనాలు చల్లే కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు సూచనలు చేశారు.ప్రకృతి వ్యవసాయం, సహజ పద్ధతుల్లో విత్తన శుద్ధి, పంట వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకుని తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందే పంటలను సాగు చేయాలని కోరారు. కనీసం మూడు రకాల పంటలు వేసుకోవాలని సూచించారు.అనంతరం బోగోలు గ్రామ చెరువులో 15 ఎకరాల్లో పశుగ్రాస పంటల సాగుకు విత్తనాలు చల్లారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, పొలాలకు దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డీఈఈసెట్ రెండో దశ వెబ్ ఆప్షన్లకు అవకాశం



**అన్నమయ్య జిల్లా, మన జనప్రగతి ఆగస్టు 12:–** డీఈఈసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు డీఎల్‌ఎడ్ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 13 నుంచి 16 వరకు రెండో దశ వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు రాయచోటి డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.ఆగస్టు 17 నుంచి 20 వరకు సీట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని, సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 21 నుంచి 24 వరకు సంబంధిత డైట్ కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత గడువులో వెబ్ ఆప్షన్లు నమోదు చేసి, కేటాయించిన కళాశాలలో ప్రవేశం పొందాలని ఆయన కోరారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్ట్ 12:–** జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్ధి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి బి. లీలావెంకటశేషాద్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కర్నూలులోని పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణ మరియు సైబర్ సెక్యూరిటీ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య






ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గిరిధర్, ట్రాఫిక్ సి.ఐ.మన్సూరుద్దీన్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివ రామ చంద్ర రావు, ఎన్జీవో ఆర్. శ్రీనివాస్, వివేకానంద యువ ఫోరం ప్రతినిధి తదితరులు పాల్గొని విద్యార్థులకు సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. అనంతరం కళాశాల ప్రాంగణంలో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యార్థులు మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి బి. లీలావెంకటశేషాద్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో చట్టాలపై అవగాహన, సామాజిక బాధ్యత, సైబర్ భద్రత ,పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:–** మండలంలోని పాములూరు గ్రామంలోని మాజీ సర్పంచ్ కోడూరు పెద్ద నాగ సుబ్బారెడ్డి ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభం కింద నుంచి నీరు ప్రవహిస్తూ ఉండడంతో ప్రమాదకరంగా మారింది. విద్యుత్ అధికారులు గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నాగ సుబ్బారెడ్డి ఇంటి వద్ద కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసే ముందు జెసిబి తో గుంత ను తవ్వారు. గుంతను తవ్వే క్రమంలో త్రాగునీటి పైపులైనులు పగిలిపోయాయి. త్రాగునీటి పైపులైనుకు మరమ్మతులు చేయకుండా కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో విద్యుత్ స్తంభం కింద నుంచి నీళ్లు బయటికి వస్తున్నాయి. ఈ విషయమై స్థానికులు పలుమార్లు సంబంధిత కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. క్రమేణా విద్యుత్ స్తంభం ఒరిగి ఇంటిపై పడే ప్రమాదం ఉందని ఇంటి యజమాని పెద్ద నాగ సుబ్బారెడ్డి వాపోతున్నాడు. అధికారులు స్పందించి వెంటనే నీళ్లు బయటకు రాకుండా పైపులైనుకు మరమ్మత్తులు చేసి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం




**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 12 :–** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దిశ లెడ్ నియంత్రణ సంస్థ, పత్తికొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పత్తికొండలో సుఖవ్యాధులు ఎస్ టి ఐ ఆర్ టి ఐహెచ్ఐవీఎయిడ్స్‌పై విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. కె. కల్పన, సూపరింటెండెంట్, సిహెచ్ సిపత్తికొండ హాజరై విద్యార్థులకు హెచ్ఐవీఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, సుఖవ్యాధులు, పరీక్షలు మరియు చికిత్సపై అవగాహన కల్పించారు. యువత ఆరోగ్యంపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా హెచ్ఐవీఎయిడ్స్ మరియు సుఖవ్యాధుల నివారణలో కీలక పాత్ర పోషించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నీరజ, ఎన్ ఎస్ ఎస్కో–ఆర్డినేటర్ రామకృష్ణ, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు.డిఐఎస్హెచ్ ఏ ఎల్ డినియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ మాట్లాడుతూ యువత హెచ్ఐవీఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించుకుని, సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు.

# నకిలీ కారుణ్య ఉద్యోగ నియామకాల కేసులో ఇద్దరు అరెస్ట్





**కడప, మన జనప్రగతి ఆగస్టు 12:–** కారుణ్య నియామకాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసి, నకిలీ ప్రభుత్వ నియామక ఉత్తర్వులు సృష్టించి భారీగా డబ్బులు వసూలు చేసిన ఇద్దరు కీలక నిందితులను కడప టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ మీడియా సమావేశంలో వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. ZP కార్యాలయంలో గతంలో పనిచేసిన సయ్యద్ మస్తాన్ వల్లి (46), చిలుమూరు శ్రీనివాసుల రెడ్డి (46)లు కారుణ్య ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సుమారు 25 మంది నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. నకిలీ నియామక ఉత్తర్వులు, అధికారుల ఫోర్జరీ సంతకాలతో కొందరిని ప్రభుత్వ ఉద్యోగాల్లో చేర్పించినట్లు గుర్తించారు.నకిలీ ఉత్తర్వులతో ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు సుమారు రూ.3.80 కోట్ల జీతభత్యాలు చెల్లించడంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ కేసులో మరో 25 మంది అభ్యర్థుల పాత్రతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది ప్రమేయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# జిల్లా కలెక్టర్ ఎదుట వీఆర్‌ఏల ధర్నా

**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 12:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏలు) బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు,ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఎన్.పెద్దన్నతో పాటు రాష్ట్ర సంఘ నాయకులు తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వీఆర్‌ఏల సమస్యలతో కూడిన వినతిపత్రంతో పాటు కార్యాచరణ నివేదికను సమర్పించారు, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,పరిష్కారం కోసం నివేదిక పంపిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వీఆర్‌ఏలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ మండల వీఆర్‌ఏల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తలారి మారుతి, ఉపాధ్యక్షురాలు సి.అరుణ కుమారి,ప్రేమకుమార్, చంద్రహాస్,నాగేంద్ర, మారెన్న, ఉలిగన్న పాల్గొన్నారు.

# సుఖవ్యాధులు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమం



**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 12 :–** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా డి ఐ ఎస్ హెచ్ ఏ ఎల్ ఈ డినియంత్రణ సంస్థ, పత్తికొండ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల, పత్తికొండలో సుఖవ్యాధులు ఎస్ టి ఐ ఎస్ హెచ్.ఐ.వి. ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఐ సి టి సి కౌన్సిలర్ విద్యార్థులకు హెచ్.ఐ.వి.ఎయిడ్స్, సుఖవ్యాధులు ఎస్ టి ఐ ఎస్లూ, వాటి వ్యాప్తి, నివారణ మార్గాలు, పరీక్షలు మరియు చికిత్సకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తులతో సాధారణంగా కలిసి మాట్లాడటం, చేతులు కలపడం, కలిసి భోజనం చేయడం, ఒకే తరగతి గదిలో ఉండటం వంటి సాధారణ పరిచయాల ద్వారా హెచ్.ఐ.వి. వ్యాప్తి చెందదని వివరించారు. హెచ్.ఐ.వి. వ్యాప్తి చెందే ప్రధాన మార్గాలు, నివారణ చర్యలు మరియు అవసరమైనప్పుడు హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవడం గురించి వివరించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ రమణ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి.ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే, హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి గౌరవం మరియు సహకారం అందించాలని విద్యార్థులకు సూచించారు. యువత సరైన ఆరోగ్య సమాచారం తెలుసుకొని, అపోహలకు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన ఆరోగ్య ప్రవర్తనను అలవర్చుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐ ఎస్‌ఎచ్‌ఎ ఎల్‌ఈడి నియంత్రణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రమణ తో పాటు సిబ్బంది నిలావతి, నీలమ్మ, వీరలక్ష్మి, వైష్ణవి, జయమ్మ, మధు పాల్గొన్నారు.

## నిన్న అవుట్ డోర్ స్టేడియం కర్నూల్‌లో జరిగినటువంటి అమరావతి ఛాంపియన్షిప్




**పత్తికొండ మన జన ప్రగతి ఆగస్టు 12 :** జిల్లా స్థాయి యు23,17 బాలుర ఖో ఖో సెలక్షన్స్ టోర్నమెంట్లో తుగ్గలి క్రీడాకారులు ఖో ఖో లో జిల్లా స్థాయి టోర్నమెంట్లో అద్భుతంగా ఆడి, రాష్ట్రస్థాయి అమరావతిలో జరిగే అమరావతి ఛాంపియన్షిప్స్ టోర్నమెంట్లో బి అనిల్, మహేష్, శివ,కార్తీక్,సాయి, హరికృష్ణ, అభి, నవీన్,పాల్గొంటారని, పత్తికొండ నియోజకవర్గ గేమ్స్, & స్పోర్ట్స్ఇన్చార్జి చందు నాయక్ తెలిపారు. క్రీడాకారులకు,గ్రామ పెద్దలు,సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## ఎన్నారై ఆధ్వర్యంలో అంజద్ భాష జన్మదిన వేడుకలు




**కడప మనజన ప్రగతి ఆగస్టు 12:-** నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష నివాసము నందు యూఏఈ దుబాయ్ కన్వీనర్ సయ్యద్ అక్రమ్ ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలపాటి పెన్నిధి పరిపాలన దక్షుడు ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో పాలుపంచుకొనే గొప్ప నాయకుడు అంజద్ భాష జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వించక తగిన విషయమని తెలిపారు. అంజద్ భాష ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపు కోవాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖశాంతులో రాజకీయంగా ఎన్నో పదవులు అనుభవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ ,కువైట్ ఎన్నారై యు. రమణారెడ్డి, షంషుద్దీయి, కడప ఎన్నారై గ్రూప్ షేక్ గయాజ్, షేక్ ఉమైర్ .డిష్ జిలాన్, బాబు బాయ్ , తోట కృష్ణ , సుబ్బారెడ్డి, ఫారూఖ్ పాల్గొన్నారు.

## శ్రీ మానసాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 12: -** కడపచెన్నై జాతీయ రహదారిపై కను మలోపల్లె సమీపంలోని శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు నిర్వహించి, మూలవిరాట్ ఉత్సవ విగ్రహాన్ని భాజా భజంత్రీల నడుమ ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ భక్తులు ప్రత్యేక కోలాటాలతో అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. కడప, మాధవరం తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు అందజేసి అన్నప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన బోరు ప్రారంభోత్సవంలో పాల్గొన్న హరితమ్మ



**చిన్నమండెం మన జనప్రగతి ఆగస్టు 12** నూతన బోరు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మ పాల్గొని బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన బోరు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మూవీ రెడ్డప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: ఎమ్మెల్యేకు వినతి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 12:-** విద్యుత్ మీటర్ రీడర్లకు విద్యుత్ సంస్థల్లోనే ఉద్యోగాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యాచరణ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్లు మాట్లాడుతూ.. తమ నియోజకవర్గ పరిధిలో అనేక సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ రీడర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి నెల ఇంటింటికీ తిరిగి మీటర్ రీడింగులు తీసి విద్యుత్ బిల్లులు అందిస్తూ ప్రజలకు, విద్యుత్ సంస్థలకు సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల అమలు నేపథ్యంలో తమ ఉపాధికి ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది మీటర్ రీడర్లు ఈ ఉద్యోగంపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల కారణంగా తమ ఉపాధి కోల్పోతే కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, విద్యుత్ సంస్థల్లోనే అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు వారి అర్హతల ఆధారంగా విద్యుత్ సంస్థల్లోనే ఉద్యోగాలు కల్పించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచ్‌మెన్, డ్రైవర్ తదితర పోస్టుల్లో అవకాశం కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నిద్రమత్తులో ఆర్ అండ్ బి అధికారులు




**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 12:-** పత్తికొండ పట్టణంలో మార్పు కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార పాదయాత్ర ఆరో రోజుకు చేరుకుంది. ఆరో రోజు కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, సిపిఐ పట్టణ కార్యదర్శి నల్లమల రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పార్టీలకతీతంగా ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటమే సిపిఐ ప్రచార పాదయాత్ర ప్రధాన లక్ష్యం" అని అన్నారు. పత్తికొండ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం జరిగే వరకు సిపిఐ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.కర్నూలు రోడ్డులోని బ్రిడ్జిపై డివైడర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వెళ్లే సమయంలో ప్రమాదాలకు అవకాశం ఉందని, ముఖ్యంగా విద్యార్థులు, పాదచారుల భద్రత దృష్ట్యా వెంటనే డివైడర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కొన్ని పేపర్ల ప్రకటన ద్వారా కూడా ప్రధాన రహదారుల దగ్గర పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేసిన ఇంతవరకు కూడా స్కూల్ ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్య వైఖరి వహించడం సరైనది కాదని ఎంతోమంది చిన్నారుల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఆర్ అండ్ బి అధికారులకు ఉందని ఈ సందర్భంగా వారికి గుర్తు చేస్తూఅధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న నెట్టకంటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట్రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా నాయకులు వెంకట్రామిరెడ్డి, శాఖ కార్యదర్శులు రవి, నాగేంద్ర, శంకర్, మురళి, అంజి, నాగన్న తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు "జ్ఞానజ్యోతి" 120 రోజుల శిక్షణా తరగతులు ప్రారంభం

### - అంగన్వాడీ కార్యకర్తల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ






**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 12:-**అంగన్వాడీ కార్యకర్తల బోధనా సమర్థతను పెంపొందించేందుకు ఉద్దేశించిన "జ్ఞాన జ్యోతి 120 డేస్ శిక్షణ" కార్యక్రమంలో భాగంగా రెండవ,మూడవ సంవత్సరాల శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రెండు విడతలుగా(ఫేజులుగా) నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు రెండవ విడత (సెకండ్ ఫేస్) ఈ నెల 22, 24 మరియు 25వ తేదీలలో నిర్వహిస్తారు. గతంలో మొదటి సంవత్సరం శిక్షణలో భాగంగా నూతన విద్యా విధానం (ఎన్ఈపి 2020) ప్రకారం 5 ముఖ్యమైన డొమైన్ల (డోమైన్స్) పై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం జరుగుతున్న రెండవ మరియు మూడవ సంవత్సరాల శిక్షణలోనవచేతన మరియు ఆధార్‌శీల అంశా లు టిఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) & ఆర్ఎల్ఎం (రీడింగ్ లెర్నింగ్ మెటీరి యల్)వినియోగం మదర్ ఐడీ కార్డ్స్ ప్రాముఖ్యత,చిన్న పిల్లల ప్రగతిని అంచనా వేసే అసెస్మెంట్ విధానాలపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఇంచార్జి సిడిపిఓ మాబున్ని నాయ కత్వం వహించగా,డిఆర్‌పి లు మధుసూదన్,సుబ్బిరెడ్డి,గౌతమ్, రాజ్యలక్ష్మి,హేమలత శిక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 24న కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధర్నాను విజయవంతం చేయండి




**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 12:-** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆగస్టు 24వ తేదీన తిరుపతి జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కటారి గోపాల్ కోరారు. డిహెచ్‌పిఎస్ చిట్వేలి మండల కార్యదర్శి సిద్దారపు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించి, వాటిని ఎస్సీల ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధికి వాడాలని కోరారు. గత 12 సంవత్సరాలుగా సబ్ ప్లాన్ నిధుల విడుదల, ఖర్చు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన ఆరోపించారు. విడుదలైన నిధులను సైతం తల్లికి వందనం, పెన్షన్ వంటి జనరల్ పథకాలకు మళ్లిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు గత 2 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే 90 శాతం సబ్సిడీ నిధులను పూర్తిగా నిలిపివేశారని తెలిపారు. బస్సులు, కార్లు, చిన్న పరిశ్రమలకు ఇవ్వాల్సిన సుమారు 870 కోట్ల రూ పాయల సబ్సిడీ ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం 24న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఐదు మండలాల దళితులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, సాయి, ఈశ్వరయ్య, బన్నీ పాల్గొన్నారు

## ఈనెల 14న సోలార్ బాధిత రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి


### - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి



**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 12 :-** సోలార్ కంపెనీలు గ్రామపంచాయతీకి 10 శాతం నిధులు ఎవరి ఖాతాలోకి వెళు తున్నాయి ఏ గ్రామం అభివృద్ధి అయింది. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఈనెల 14వ తారీఖున అనంతపురం జిల్లా గుత్తి పట్టణం నందు పెద్ద శాదిఖాన ఫంక్షన్ హాల్ లో సోలార్ బాధిత రైతులు తలపెట్టిన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామం నందు రైతు సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 సంవత్సరాల 11 నెలల దీర్ఘకాలిక ఒప్పందం వల్ల భూములపై రైతులు శాస్త్రీయతంగా హక్కు కోల్పోయే అవకాశం ఉందని ఐదు సంవత్సరాలకు ఒకసారి లీజు ఒప్పందం తిరిగి రాయాలని పాత ఒప్పందాలను రద్దు చేయాలని వారు తెలిపారు. రైతుల భూములను సోలార్ కంపెనీలు లీజుకు తీసుకోవడంలో కొనుగోలులో మధ్య దళారులు ద్వారా కాకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. 14వ తారీకు అనంతపురం జిల్లా గుత్తి పట్టణం నందు జరిగే సోలార్ బాధిత రైతు రాష్ట్ర సదస్సులో సోలార్ కంపెనీలు రైతులతో కుదుర్చుకుంటున్నటువంటి దీర్ఘకాలిక ఒప్పందాల వల్ల రైతులకు కలిగే నష్టాల గురించి 14 డిమాండ్లతో కూడిన ప్రసంగాలు చేయనున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పత్తికొండ మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర రైతు సంఘం అధ్యక్షులు గంగన్న ఉపాధ్యక్షులు మధు రాజుల కారప్ప కౌలుట్ల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురేంద్ర బ్రహ్మయ్య జయప్రకాశ్ రెడ్డి ఉమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైభవంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంత్యుత్సవాలు

### - అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందిన ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 12:-** పులివెందుల పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు పురస్కరించుకుని అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందిన ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు. ఈ పూజా కార్యక్రమాలకు విచ్చేసిన పులివెందుల ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు కి ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం సీఐ ప్రసాదరావు అమ్మవారి దివ్య దర్శనం చేసుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆశీస్సులు అందుకున్నారు. ఈ ఉత్సవాల్లో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థాన దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు పట్టణానికి చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పండుగ వాతావరణంలో ఆలయ ప్రాంగణం భక్తుల అమ్మవారి నామస్మరణలతో మారుమోగింది.

## విశ్వనాథరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

### - వైఎస్ఆర్ సిపి నాయకుడు విశ్వనాథరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి



**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 12:**గాలివీడు మండలం చీమలచెరువుపల్లెకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్లి విశ్వనాథరెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి బుధవారం చీమల చెరువుపల్లెకు వెళ్లి విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతిపట్ల శ్రీకాంత్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. విశ్వనాథరెడ్డి పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13- 08 - 2026

# భక్తిశ్రద్ధలతో రామలింగ చౌడేశ్వరి దేవి నాలుగవ వార్షికోత్సవం

**● వైభవంగా అమ్మవారికి బోణాలు**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 12:-** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి మరియు నాలుగవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భముగా అమ్మవారికి బోణాలు సమర్పించేందుకు మహిళా భక్తులు అశేష జనసమూహంగా ఆలయ ప్రాంగణానికి తరలివచ్చారు. మహిళలు నిష్ఠతో సమర్పించిన బోణాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. అనంతరం నిర్వహించిన అమ్మవారి ప్రాకారోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారి దివ్య దర్శనం పొంది ఆశీస్సులు అందుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ సన్నిధిలో సుమారు 6 వేల మంది భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీకి అభినందనలుఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన మచ్చా రాజేంద్రనాథ్, జొన్నా నారాయణ, టీచర్ అంకన్న, మామిడిశెట్టి ప్రసాద్, జొన్నా శ్రీనివాస ప్రసాద్, అగిశం శ్రీనివాసులుతో పాటు కమిటీ సభ్యులను, ఆలయ నిర్వాహకులను భక్తజనం ప్రత్యేకంగా అభినందించారు.

# చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న బీటెక్ రవి దంపతులు

**- ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:-** పులివెందుల పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు మరియు ఆషాడ అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తన సతీమణి లతా రెడ్డితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన బీటెక్ రవి దంపతులకు నిర్వాహకులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ఆశీస్సులు అందించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం, కుంకుమార్చన మరియు మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో తెచ్చిన బోనాలు, జ్యోతులతో దేవస్థాన ప్రాకారంలో వైభవంగా ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో అఖండ ప్రజానీకానికి, నియోజకవర్గ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థాన దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భాకరాపేట బస్టాండ్‌తో.. ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



**సిద్ధవటం, మన జనప్రగతి ఆగస్టు 12:-** మండలంలోని భాకరాపేట కూడలిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బద్వేల్, పోరుమామిళ్ల, గిద్దలూరు, విజయవాడ, వింజమూరు తదితర దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఈ బస్టాండ్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. బస్సుల కోసం పిల్లలు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి నిలువ నీడ లేకుండా రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారడంతో పాటు పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ కన్యాకుమారిని వివరణ కోరగా.. భాకరాపేట కూడలి బస్టాండ్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. త్వరలో తాము ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# టీడీపీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి



**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 12: -** సిద్ధవటం మండల టీడీపీ అధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన బుధవారం మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, డోర్ టు డోర్ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత చురుగ్గా తీసుకెళ్లడంపై పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చర్చించారు. జగన్‌మోహన్ రాజు ఆదేశాల మేరకు ఓటర్ల చేర్పులు, మార్పులపై ప్రతి బూత్‌లో బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు సమన్వయంతో పనిచేసి పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవాలని నిర్ణయించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు నాగమణిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి దారపునేని రాజానాయుడు, సర్పంచ్ ఓబులయ్య, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వెంకటరమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, పార్లమెంట్ తెలుగు యువత పార్ల రాంప్రసాద్, పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, పెద హరి, వెలుగుపల్లి నారాయణరెడ్డి, వంతాటిపల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ ఖాదర్‌బాషా, మేకనాపురం బాల, ఆకుల సుబ్బరాయుడు, కడపయపల్లె పాలకొండయ్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమితో నిరాశ పడొద్దు, విజయానికి తొలిమెట్టుగా మార్చుకోవాలి

**● పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 12:-** జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలకు నిరాశ చెందకుండా, ఓటమిని విజయానికి తొలిమెట్టుగా మార్చుకోవాలని పులివెందుల టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. తన రాజకీయ జీవితంలో తొలి ప్రయత్నంలో ఓడిపోయినా, ఆ తర్వాత ఎమ్మెల్సీగా విజయం సాధించానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ఇచ్చిన హామీ మేరకు పాఠశాల అభివృద్ధి కోసం డి.ఎమ్.ఎఫ్ నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. అవసరమైతే మరో రూ.5 నుండి 6 లక్షలు తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాల అభివృద్ధి పనులను సెలవుల్లోనే పూర్తి చేయిస్తామని, ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేలా నీడ మరియు ఇతర వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోచదువుతున్నామని విద్యార్థులు ఎప్పుడూ చిన్నచూపు చూసుకోకూడదని, దేశంలోని అనేకమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. ప్రభుత్వ బడి విద్యార్థుల్లో సహజమైన పోటీతత్వం, పట్టుదల ఎక్కువగా ఉంటాయని అభినందించారు. చదువులో సమస్యలు, సందేశాలు ఎదురైతే భయపడకుండా ప్రాక్టీస్ చేయాలని, అనుమానాలను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో స్వేచ్ఛగా చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో విద్య ద్వారా మార్పు తీసుకురావడానికి హెడ్‌మాస్టర్ గంగిరెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ పాఠశాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తన సోదరి కూడా ఇక్కడే 7 నుండి 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీలో హెచ్ఓడీ గా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల ఇన్చార్జ్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్కౌట్ శిక్షణతో ప్రపంచస్థాయి పౌరులుగా ఎదగాలి



**పీలేరు, మన జనప్రగతి ఆగస్టు 12: -** స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, నైతిక విలువలు పెంపొందుతాయని అన్నమయ్య జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. పీలేరు భువన విద్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రథమ సోపాన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కౌట్ శిక్షణ ద్వారా నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రథమ చికిత్స, విపత్తుల సమయంలో సేవలు, మానవతా విలువలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని స్కౌట్ శిక్షణ రికార్డులను పరిశీలించి, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, 280 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రంకొండలో పర్యటించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**గుర్రంకొండ మన జన ప్రగతి ఆగస్టు 12 :-** మండలంలోని సంగసముద్రం గ్రామములో గుంటూరు ఆచార్య ఎన్ గి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వి సి డా :పాలమడుగు సత్యనారాయణ పర్యటించారు. ఎల్నినో తీవ్రమౌతున్న నేపథ్యం లో వ్యవసాయ పరిస్థితులను గ్రామము నందు పశు గ్రాస పంటలను టమోటా పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడు ఇకపై వర్షాలు కురిసినా ఆరుతడి పంటలైన కంది, అలసంద, అనుములు, ఉలవ, మినుము, జొన్న, సజ్జ, ఆముదం పంటలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు. ఎల్నినో ప్రభావం ప్రభుత్వం వారికి తెలుపుతామన్నారు. ఈకార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు నాయని జగదీష్ కుమార్, సంగసముద్రం శేఖర్, యల్లంపల్లి మాజీ ఉప సర్పంచ్ కె. రెడ్డెప్ప రెడ్డి, మురళి, చలమా రెడ్డి, ఏ యం సి డైరెక్టర్ బయ్యారెడ్డి తదితరులు పాల్గొని అధికారులు కె వి కె సీనియర్ సైంటిస్ట్ మంజుల, ఇతర కె వి కె సైంటిస్టులు, ఆచార్య ఎన్ గి రంగా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, వాల్మీకి పురం ఏ డి ఏ నాగప్రసాద్, వ్యవసాయ అధికారి టి. రత్నమ్మ, రాజేష్, అమృత కుమార్, మల్లేశ్వరి, రాజు లకు తమ సహకారం అన్నిచ్చారని తెలిపారు .

# ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:-** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని భాజపా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ పిలుపునిచ్చారు. వేంపల్లి లోని పిరమిడ్ నగర్ లో బుధవారం భాజపా ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి మీద మువ్వన్నెల జెండాను ఎగురవేసి తమలోని దేశభక్తిని చాటి చెప్పాలన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాలను హర్గర్ తిరంగాతో జాతీయ భావంతో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, వృష బాచలేశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యుడు సునీల్ కుమార్, భాజపా నేతలు ప్రసాద్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు




**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 12: -** సిద్ధవటం మండలం పొన్నవోలు, వెంకటాయపల్లి, జ్యోతి గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కే. రమేష్‌రెడ్డి నిర్వహించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ తరఫున పలు సూచనలు, సలహాలు అందించారు. నీటి వినియోగాన్ని పొదుపుగా చేసుకోవడంతో పాటు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుతం వరి ప్రధాన పంటగా సాగవుతుండగా, వరి చిరుపొట్ట దశలో ఉన్నందున ఎకరాకు 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ కలిపి వేయాలని తెలిపారు. దీంతో మొక్కల్లో వ్యాధి నిరోధకత పెరగడంతో పాటు తెగుళ్ల ఉధృతి తగ్గి, నాణ్యమైన దిగుబడి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. వరిలో విత్తన శుద్ధి, కాలి బాటలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంటలను పరిశీలించగా నల్లి, పాముపొడ తెగుళ్లను గుర్తించినట్లు తెలిపారు. నల్లి నివారణకు ప్రాపర్‌గైట్ 2 మి.లీ. లీటర్ నీటికి, పాముపొడ తెగులు నివారణకు వాలిడామైసిన్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వై. ప్రభాకర్‌రెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి రమణ, వీహెచ్ఏ హసీనా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రీ సర్వే ద్వారా రైతులకు సమస్యలు సృష్టించకండి.. తీర్చండి



**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 12: -** చిట్వేలి మండలంలోని భూములను రీ - సర్వే చేస్తున్నప్పుడు రైతులకు సమస్యలు సృష్టించకుండా వాటిని తీర్చేందుకు గ్రామ రెవెన్యూ అధికారులు కృషి చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గ్రామ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం చిట్వేలి మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పిఓటి భూముల సమస్య వచ్చినప్పుడు పట్టా పొందిన భూమి యజమానులు సాగు చేయకుండా పట్టా పొందేందుకు అర్హులైన ఇతరులు సాగు చేస్తున్నచో వారి పేరుతో రికార్డులలో నమోదు చేసి పిఓటి భూములు అని నమోదు చేయాలని సూచించారు. భూముల విస్తీర్ణం కొలిచినప్పుడు ఎక్కువ తక్కువలు వస్తే ఆ పొలానికి నాలుగు వైపులా ఉన్న రైతులతో సంప్రదించి సమస్యలు లేకుండా పరిష్కరించాలని సూచించారు. రీ - సర్వేలో సమస్య తీవ్రతను బట్టి జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారితో సంప్రదించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో చిట్వేలి మండల రెవెన్యూ అధికారి నరసింహారావు, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్ రావు, సర్వేయర్ త్యాగరాజు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలు



**అన్నమయ్య ప్రతినిధి మన జనప్రగతి ఆగస్టు 12:-** రాయచోటి పట్టణంలోని చౌడేశ్వరీ దేవి కాలనీలో ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో బుధవారం ఉదయం అమ్మవారి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మ వారికి పుష్పాలతో సుందరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని పాలతో అభిషేకం మరియు 108 బిందెలు పసుపు నీటితో అభిషేకం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో చౌడేశ్వరీ కాలనీ మహిళలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ సభ్యులు, భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13- 08 - 2026

## పాపాయి చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన హరితమ్మ



**చిన్నమండెం మన జనప్రగతి ఆగస్టు 12 :–** మండలం పడమటికోన గ్రామంలోని పాపాయి చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పాల్గొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.చెరువు అభివృద్ధితో రైతులకు సాగునీటి వసతులు మెరుగుపడి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని లిహరితమ్మ తెలిపారు. చిన్నమండెం మండల అధ్యక్షులు ముగిరెడ్డి అప్ప తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక



**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 12:–** రాష్ట్ర స్థాయి వాలీబాల్ అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 పోటీలకు గాలివీడు మండల కేంద్రంలోని శ్రీ రవిచంద్ర సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థి ఫజిల్ ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సింటో ఇమ్మాన్యుయేల్, సైజు థామస్ తెలిపారు.మంగళవారం రాయచోటిలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. త్వరలో తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నట్లు తెలిపారు.విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ లీజా జాయ్, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మ , హర్షం వ్యక్తపరచి అభినందించారు.

## 50 మంది లబ్ధిదారులకు రూ.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కడప మన జనప్రగతి ఆగస్టు 12 :–** కడప నగరంలోని ద్వారకా నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా 50 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.43 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన మహిళను బాధ్యతతో బంధువులకు అప్పగించాం

### - రామాపురం ఎస్ఐ శివకుమార్



**రామాపురం మన జనప్రగతి ఆగస్టు 12:–** గత మూడు రోజులుగా కనిపించకుండా పోయిన మహిళ ఆచూకీ కనుగొని తమ కుటుంబ సభ్యులకు బాధ్యతగా అప్పగించామని రామాపురం ఎస్సై శివకుమార్ అన్నారుకుటుంబ సభ్యుల ఫిర్యాదును స్వీకరించిన రామాపురం ఎస్ఐ శివకుమార్ ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసుల నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేక దర్యాప్తు ఫలితంగా మహిళ దువ్వూరులో ఉన్నట్లు గుర్తించి, ఆమె ను సురక్షితంగా పోలీసుల ఆధీనంలోకి తీసుకువచ్చారు. మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో మహిళ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రామాపురం పోలీసు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన ఎస్ఐ శివకుమార్ కి మరియు సహకరించిన పోలీసు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## భర్త హత్య కేసులో భార్య, ప్రియుడు అరెస్ట్

**• భర్త దారుణ హత్య.. భార్య, ప్రియుడు అరెస్ట్**



**పీలేరు,మన జనప్రగతి ఆగస్టు 12:–** వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన పీలేరులో ఈనెల 7న చోటుచేసుకుంది. హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితులు ప్రయత్నించగా, పోలీసుల సాంకేతిక ఆధారాలతో కుట్ర వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం.. పీలేరుకు చెందిన మంగినేని ఉమాదేవి (41), చంద్రగిరి మండలానికి చెందిన చారాల సుబ్రహ్మణ్యం (32)తో కలిసి భర్త మంగినేని వెంకట సుబ్రహ్మణ్యం (45)కు నిద్రమాత్రలు ఇచ్చి, అనంతరం ఇనుప రాడ్, గుండ్రాయితో దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని రోడ్డుపై పడేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడించారు.కేసు దర్యాప్తులో నిందితుల ప్రమేయం నిర్ధారణ కావడంతో ఉమాదేవి, సుబ్రహ్మణ్యాన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మదనపల్లెలో మీడియా సమావేశంలో వెల్లడించారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

## వైభవంగా చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి పుట్టినరోజు ఉత్సవం

### - భక్తులతో పోటెత్తిన అమ్మవారి ఆలయం



**చెన్నూరు, మన జనప్రగతి, ఆగస్టు, 12:**చెన్నూరు పెన్నా నది తీరం పరమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి 97వ పుట్టినరోజు ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు, శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమావాస్య రోజు జన్మించడంతో పుట్టినరోజు ఉత్సవాలు ప్రతి ఏడాది అమావాస్య రోజున 96 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు, ఈ సంవత్సరం కూడా అమ్మవారి 97వ పుట్టినరోజు ఉత్సవాన్ని అమావాస్య రోజున నిర్వహించడం జరిగింది, ఉదయం ఐదు గంటలకు గణపతి పూజ నిర్వహించారు, అనంతరం ఐదున్నర గంటలకు అమ్మవారికి నవ9 నదీ జలములతో అభిషేక పూజలు నిర్వహించారు, పంచామృతాభిషేకం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు, ఉదయం 9 గంటలకు కుంకుమార్చన నిర్వహించారు, ఉదయం 10 గంటల నుంచి ఆలయం ప్రక్కన చౌడేశ్వరి దేవికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు, 11 గంటలకు అమ్మవారిఊంజలసేవ నిర్వహించారు, ఉదయం 8 గంటలకే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు, అమ్మవారి గర్భగుడిలో ఆలయం చుట్టూ ప్రత్యేక పూలతో అలంకరణ నిర్వహించారు,ఆరుబయట సల్వా పందిర్లు ఏర్పాటు చేశారు, అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు, 12 గంటల నుంచి భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు, పెద్ద ఎత్తున మహిళలు భక్తులు హాజరయ్యారు, చెన్నూరు మండలం శివాల పల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అమావాస్య రోజు కావడంతో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు పూల అలంకరణ నిర్వహించారు, భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ నిర్వాహకులు అందజేశారు,

## స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా చెన్నూరు గ్రామపంచాయతీలో విస్తృత పారిశుధ్య పనులు

### - పనులను పరిశీలించిన డీఎల్పీఓ విజయభాస్కర్




**చెన్నూరు, మన జనప్రగతి, ఆగస్టు 12,:**స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీలో బుధవారం విస్తృతంగా నిర్వహించారు. పారిశుధ్య పనులను డిఎల్పిఓ విజయభాస్కర్ పర్యవేక్షించగా, గ్రామపంచాయతీ పీడీఓలు, సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా చెన్నూరు గ్రామ పంచాయతీ నందు ప్రవహిస్తున్న ప్రధాన మేజర్ డ్రైనేజీ కాలువను పరిశుభ్రం చేసి, నీటి ప్రవాహం సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. రహదారుల వెంట పేరుకుపోయిన చెత్త, మురుగు, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. డి ఎల్ పి ఓ విజయభాస్కర్ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతను కాపాడడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథం ద్వారా చెత్తను అందించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మరియు పారిశుధ్య కార్మికులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పీడీఓల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడి, కాలువల శుభ్రత, చెత్త దిబ్బల తొలగింపు, పిచ్చి మొక్కల నిర్మూలన, రహదారుల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏవో, వర ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో రామచంద్ర రెడ్డి మరియు పిడిఓలు గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**కాకినాడ,మన జనప్రగతి ఆగస్ట్ 12:–** ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్ఏ) ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాకినాడ జిల్లాలో విఆర్ఎల ధర్నా నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న సమస్యలను, ఇబ్బందులను తొలగించాలని కోరుతూ ఈ ధర్నా చేపట్టారు. వీఆర్ఏలకు తగిన భద్రత హక్కులు కల్పించాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు, ఉద్యోగం పురోగతి అవకాశాలు ఇవ్వాలన్నారు. అలాగే వీఆర్ఏల వారి కుటుంబాల భవిష్యత్తు రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు 20 ఏళ్లుగా ఎటువంటి పదోన్నతి లేకుండా తాము తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని చెప్పారు. రికార్డ్ అసిస్టెంట్లుగా ఉద్యోగ పదోన్నతి కల్పించి స్కేలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం జిల్లా కలెక్టర్‌కు సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు సురేష్ ఇజ్రాయిల్, ప్రధాన కార్యదర్శి చినబాబుజీల ఆధ్వర్యంలో అందించారు. ఈ ధర్నాకు పలువురు వీఆర్వోలు మద్దతు ప్రకటించారు.

## గ్రంథాలయల పితామహుడు రంగనాథన్ 134వ జయంతి వేడుక




**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 12:–** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డా. ఎస్.ఆర్. రంగనాథన్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె ,జె,ఎస్, ఎల్,కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత డా. ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె, ఎస్,ఎన్, ఎల్. కుమారి మాట్లాడుతూ, డా. ఎస్.ఆర్. రంగనాథన్ భారతదేశ గ్రంథాలయ రంగానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడని అన్నారు. ఆయన ద్విబిందు వర్గీకరణ పద్ధతిని రూపొందించిన ప్రముఖ భారతీయ గ్రంథాలయ శాస్త్రవేత్త అని గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువ చేసి, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలియజేశారు. ముఖ్యంగా ఆయన ప్రతిపాదించిన "గ్రంథాలయ పంచసూత్రాలు" గ్రంథాలయ సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని తెలిపారు.నేటి ఆధునిక సాంకేతిక యుగంలో గ్రంథాలయాలు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని ఆమె సూచించారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పుస్తక పఠనాన్ని తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని యువత కు పిలుపునిచ్చారు.డా. ఎస్.ఆర్. రంగనాథన్ ఆశయాలకు అనుగుణంగా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు. ఆయన సేవలు, సిద్ధాంతాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ సీనియర్ పాఠకులు జి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి రోజున గ్రంథాలయ ఉద్యోగుల దినోత్సవం గా జరుపుకుంటారని కావున గ్రంథాలయ ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్ ఛార్జ్ కె.కిషోర్, సీనియర్ అసిస్టెంట్ యం.శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది టి.సాయి వెంకట్రావు, టి.వీర్రాజు, యన్,వి, ఎస్. ఫణీంద్ర కుమార్, జి.దుర్గా ప్రసాద్. నాగేంద్ర కుమార్, వి.అరుణ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని డా. ఎస్.ఆర్. రంగనాథన్ కి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానానికి ప్రాధాన్యం

### - పొలాలను విజిట్ చేసిన డి. పి. ఎం. వెంకట మోహన్



**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 12:** గాలివీడు మండలం గోపన పల్లి గ్రామంలో రైతు, నల్లా బత్తుని ఇరగంరెడ్డి, సాగు చేస్తున్న 4.00 ఎకరాల ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ( పి ఎం డీ ఎస్) క్షేత్రాన్ని, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకట మోహన్ సందర్శించి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానం రైతులకు వాతావరణ అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కల్పించడంతో పాటు తక్కువ పెట్టుబడితో మెరుగైన ఫలితాలను అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.పీఎండీఎస్ విధానంలో ప్రధాన పంటలతో పాటు అలసంద, అనప వంటి సజీవ మల్చింగ్ పంటలను సాగు చేయడం వల్ల, నేలలో తేమ నిల్వ ఉండటంతో పాటు భూసార పరిరక్షణ, కలుపు నివారణ మరియు నేల ఆరోగ్యం, మెరుగుపడుతుందని వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే కషాయాలు, ద్రావణాలు, విత్తన శుద్ధి పద్ధతులు, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ( పి ఎం డీ ఎస్) కిట్లలోని వివిధ పంట రకాల ప్రాధాన్యతను వివరించారు.పీఎండీఎస్ విధానం ద్వారా వర్షాలు ప్రారంభమైన వెంటనే పంటలు వేగంగా మొలకెత్తి ఎదుగుదల సాధిస్తాయని, రైతులకు విత్తన భద్రత, పశుగ్రాస లభ్యత మరియు పంటల వైవిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు. అదనంగా ఆకుకూరలు మరియు ఇతర అనుబంధ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం గోరాన్చెరువు రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కే) పరిధిలోని మామిడిలో (పి ఎం డీ ఎస్) నమూనా క్షేత్రాలను20 రకాల పంటలు పరిశీలించారు. అలసంద, అనప మరియు ఇతర అనుబంధ పంటలను సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణ, పశుగ్రాస లభ్యత, విత్తన స్వావలంబనతో పాటు రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు.అలాగే అరివీడు (ఆర్ ఎస్ కే) రైతు సేవా కేంద్రం, పరిధిలో, ఉమాపతి (పి ఎం డీ ఎస్) ను పరిశీలించి, బహుళ, పంటల సాగు రైతులకు ఆర్థిక భద్రతను కల్పించడంతో పాటు ప్రకృతి వ్యవసాయ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయ ఆధారిత (పీ ఎం డీ ఎస్) నమూనాలను రైతులు విస్తృతంగా అవలంబించి సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకట మోహన్ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

## నేటి కాలానికి అనుగుణంగా యువత పోటీపడాలి

**ఎమ్మిగనూరు మన జనప్రగతి ఆగస్టు 12:–** సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి కాలానికి అనుగుణంగా యువత వచ్చినా అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి పీ. హేమ అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాలేజీలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో యువతకు ఎంతో అమూల్యమైన సందేశాలను అందించారు. యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా మంచి మార్గాల్లో వెళ్లి అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా, న్యాయవాదులు విమల, వీర రాఘవ, జగన్మోహన్, శ్రావణి, ధనలక్ష్మి, మహేశ్వరి, లోకదాలత్ క్లర్క్ రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిత్రలేఖనం, నాటిక, ర్యాలీతో ఏనుగుల పరిరక్షణపై చైతన్యం




**భాకరాపేట, మన జనప్రగతి ఆగస్టు 12:-** ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భాకరాపేట రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో భాకరాపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.సి.ఆర్ ఎడువాలీ పాఠశాలల్లో ఏనుగుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏనుగుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర, ఏనుగుల సంరక్షణ ఆవశ్యకత, మనుషులుఏనుగుల మధ్య సంఘర్షణలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ఏనుగుల పరిరక్షణపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేలా నాటిక ప్రదర్శించారు.అదేవిధంగా పాఠశాలల్లో ఏనుగులపై చిత్రలేఖన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో ఏనుగుల పరిరక్షణకు సంబంధించిన సంకల్పం చేయించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భాకరాపేట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఏనుగుల పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ప్రజలు ఏనుగుల సంరక్షణలో భాగస్వాములు కావాలనిఅవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, ఉపాధ్యాయులు, జే.సి.ఆర్ ఎడ్యువాలీ చైర్మన్ వై .జయచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి. మునిస్వామి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సి. రవి, కె. లక్ష్మి ప్రసాద్, వై. రాజేష్ కుమార్, ప్రదీప్ చంద్, ఎం. సదాశివయ్య, జె.బి. నిఖిల్, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటి అన్నా క్యాంటీన్లలో 10 లక్షల ఉచిత భోజనాలు

## మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సేవలకు ప్రజల ప్రశంసలు




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 12:-** నిరుపేదలు, కూలి నాలి చేసుకుని జీవించే వారు ఆకలితో ఉండకూడదనే మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన అన్నా క్యాంటీన్లు ప్రజలకు పెద్ద భరోసాగా నిలుస్తున్నాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభీష్టం మేరకు రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటీన్లలో ప్రతిరోజూ ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా భోజనాలు అందించడం విశేషం.రాయచోటి బస్టాండ్, మాసాపేట మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటీన్లలో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరంగా ఉచిత భోజనాలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 10 లక్షల భోజనాలు ఉచితంగా పంపిణీ చేయగా, ఇందుకోసం రూ.50 లక్షలు ఖర్చు చేయడం సేవా కార్యక్రమానికి నిదర్శనంగా నిలిచింది.మంగళవారం రాయచోటి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నా క్యాంటీన్ నిర్వాహకులకు రూ.4.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు నిరంతరంగా ఉచిత భోజనాలు అందేలా ఈ సేవా కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత సేవా కార్యక్రమాల ద్వారా కూడా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో రోజువారీ కూలీలు, నిరుపేదలు, వృద్ధులు, ఒంటరి మహిళలు, ఉపాధి కోసం వచ్చిన కార్మికులకు ఈ అన్నా క్యాంటీన్లు నిజమైన ఆపన్నహస్తంగా మారాయని ప్రజలు అభిప్రాయపడ్డారు.పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ లేదనే భావనతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. రూ.5కే భోజనం అందించే ప్రభుత్వ పథకాన్ని రాయచోటిలో పూర్తిగా ఉచితంగా అమలు చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారని పలువురు ప్రశంసించారు.ఈ సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండగా, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధతకు ప్రజలు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి: డైరెక్టర్ విజయ ప్రకాష్



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:** విద్యార్థులు దేశభక్తి అలవర్చుకోవాలని డైరెక్టర్ ఆచార్య విజయ ప్రకాష్ అన్నారు. ట్రిపుల్ ఐటీ లో బుధవారం 1,2,3,4,7,13,14 ఎన్ఎస్-ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అకాడమిక్ బ్లాక్-1 నుంచి క్యాంపస్ లో మూడు రంగుల జెండా తో వందేమాతరం, హర్ ఘర్ తిరంగా వంటి నినాదాలతో క్యాంపస్ మొత్తం ర్యాలీ నిర్వహించారు. చివరగా ఆర్కే వ్యాలీ సంస్కృత విభాగం అధిపతి మొహిద్దిన్ ఖాన్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతానికి విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. తరువాత వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి మన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ మన వంతు దేశ సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. దీప్తి, ఎన్ఎస్-ఎస్ యూనిట్ 1,2,3,4,7,13,14 ప్రోగ్రాం ఆఫీసర్లు, రమేష్ కైలాస్ ,డాక్టర్ సిహెచ్. రత్న కుమారి ,అనిత, కోటేశ్వరి, డాక్టర్ పి. రవికుమార్ , డాక్టర్ జి. తిరుపతి రెడ్డి , మృదంగం మాస్టర్ నాగేష్ నాయక్, గాయని లక్ష్మి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవగాహనతో ఎయిడ్స్ నియంత్రణ గణనీయంగా సాధ్యం

**రాయచోటి,మన జనప్రగతి ఆగస్టు 12:-** యువతలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంచడం ద్వారా వ్యాధి నియంత్రణలో గణనీయమైన ఫలితాలు సాధించవచ్చని డీసీహెచ్ఎస్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రాయచోటిలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్సా సేవలపై యువత సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఈ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ హెచ్ఐవీపై ఉన్న అపోహలను తొలగించి, సమాజంలో సరైన సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో యువత ముందుండాలని కోరారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీ నియంత్రణకు నిర్దేశించిన 95-95-99 లక్ష్యాల సాధనలో ప్రజలు, యువత భాగస్వామ్యం కీలకమన్నారు. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు ఎనిమిది వారాలపాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో పులివెందుల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రభంజనం

- 141 మార్కులతో జిల్లా ఫస్ట్ సాధించిన ఎస్.హిమశ్రీ
- పాఠశాల నుండి 9 మందికి జాతీయ ఉపకార వేతనాలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 12:** కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహించిన జాతీయ ఉపకార వేతనాల పరీక్ష (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ -ఎన్ఎంఎంఎస్) ఫలితాల్లో పులివెందుల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్.హిమశ్రీ 141 మార్కులు సాధించి వైఎస్ఆర్ కడప జిల్లా స్థాయిలోనే ప్రథమ స్థానం (డిస్ట్రిక్ట్ టాపర్) సాధించింది.అంతేకాకుండా,ఈ ఒక్క పాఠశాల నుంచే ఏకంగా 9 మంది విద్యార్థినులు ఈ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు.దీని ద్వారా పులివెందుల డివిజన్‌లో మొదటి స్థానంలోనూ,జిల్లా స్థాయిలో మూడవ స్థానంలోనూ నిలిచి పాఠశాల కీర్తిని చాటారు.పాఠశాల విద్యార్థినులు ఎస్.హిమశ్రీ (జిల్లా ప్రథమ బహుమతి)హితశ్రీ,అనీలా,సహేరా, తన్మయి,హవీలా,మాధవిభారతి,అక్షయ ఉపకార వేతనాలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సీ. గంగిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థినులు కష్టపడి చదివి పాఠశాలకు, పులివెందుల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువచ్చారని, ఎంపికైన ప్రతి ఒక్కరినీ వారు ప్రత్యేకంగా అభినందించారు. వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా మొత్తం 165 మంది విద్యార్థులు ఈ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యారని అధికారులు తెలిపారు.

# ఆర్‌టీసీ డ్రైవర్ నేత్రదానం.. ఇద్దరి జీవితాల్లో వెలుగులు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 12:** ప్రొద్దుటూరు భవానీ కాలనీకి చెందిన ఆర్‌టీసీ డ్రైవర్ వల్ర రఘునాథ్ రెడ్డి (54) అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మృతుని సతీమణి గంగాదేవి (ఉపాధ్యాయురాలు), కుమారులు మాధవ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బామ్మరిది అనంతపురం సీఐ శివగంగాధర్ రెడ్డి నేత్రదానానికి అంగీకరించి జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ మృతుని నివాసానికి చేరుకుని, వైద్య నిపుణుల సహకారంతో కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి భద్రంగా తరలించారు. ఈ కార్నియాల ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. "మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. నేత్రదానం మహాదానం. ప్రతి కుటుంబం ఈ మహోన్నత సేవలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. నేత్రదానం చేసిన వల్ర రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందించింది. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని సేవాసమితి ప్రతినిధులు పేర్కొన్నారు. నేత్రదానానికి సంబంధించి 9966509364 నంబర్‌కు సమాచారం అందించాలని వారు కోరారు.

# మంగంపేటలో 150 మందికి గంజాయి డిటెక్షన్ పరీక్షలు




**రైల్వేకోడూరు మన జనప్రగతి ఆగస్టు 12:-** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు మంగంపేటలో పోలీసులు ప్రత్యేక గంజాయి తనిఖీలు నిర్వహించారు. రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రైల్వేకోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, ఓబు ళవారిపల్లె ఎస్ఐ సుజ న్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గంజాయి డిటెక్షన్ బస్సు ద్వారా అనుమానితుల నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 150 మందికి పరీక్షలు చేశారు.గంజాయి విక్రయదారులు, సరఫరాదారులు, వినియోగదారులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల సమాచారాన్ని పోలీసులకు అందించాలని, సమాచారదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి అండగా...

- వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:-** వేంపల్లె పట్టణం లోని ఇమామ్ నగర్ వెనుక వీధి ప్రాంతంలో ఇటీవల జరిగిన విద్యుత్ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయురాలైన బాధితు రాలు వెంకట సుబ్బమ్మను వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్ పరామర్శించారు.ఈ ప్రమాదంలో ఇల్లు కాలి పోయి కట్టుబ ట్టలతో మిగిలిన బాధితురాలి దీనస్థితిని గుర్తించిన ఎస్ఐ తిరు పాల్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించారు. బుధవారం బాధితురాలి ఇంటికి స్వయంగా వెళ్లి ఆమెను ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాధితురాలి కుటుంబానికి అండగా నిలుస్తామనే భరోసానిస్తూ తక్షణ తన వంతు సహాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలను అందజేశారు. కష్టకాలంలో పోలీసు శాఖ తరపున అండగా నిలిచిన ఎస్ఐ తిరుపాల్ నాయక్ మానవత్వాన్ని స్థానికులు అభినందించారు.

# కలకడలో లాజికల్ వ్యత్యాసాలపై ఓటర్లకు నోటీసులు.. విచారణ




**కలకడ మన జనప్రగతి ఆగస్టు 12 :-** మండలంలో ఎస్ఐఆర్-2026 (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల్లో తలెత్తిన లాజికల్ వ్యత్యాసాలపై అధికారులు చర్యలు చేపట్టారు.బుధవారం కలకడ తహశీల్దార్ కార్యాలయంలో లాజికల్ వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారిని కార్యాలయానికి పిలిపించి విచారణ నిర్వహించారు. ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన వివరాలు మరియు ఆధారాలను అధికారులు స్వీకరించారు.ఈ విచారణను కలకడ మండల తహశీల్దార్ ఎస్. మహేశ్వరి బాయి నిర్వహించారు.ఎస్ఐఆర్-2026లో భాగంగా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రతి బిడ్డ తొలి ప్రపంచం అమ్మ ఒడి: డా:శ్రీగిరీష



**పీలేరు మన జనప్రగతి ఆగస్టు 12 :-** శిశువు పెరుగుతున్న ప్రక్రియలో భాగంగా, దగ్గు జలుబు వంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా తల్లి మెలకువలు కలిగి ఉండాలని డా:శ్రీగిరీష తల్లులకు తెలిపారు . మండలంలోని గూడరేవుపల్లిలో బుధవారం నిర్వహించిన మాత-శిశు ఆరోగ్య సేవలు నిర్వహిం చారు. శిశువుల్ని ముక్యంగా వెచ్చటి వాతావరణం, కమ్మని అమ్మపాలు, పరిశుభ్రత,రోగులకు దూరంగా ఉంచడం చేయాలని, ప్రతి రోజు గోరు వెచ్చటి నీటితో స్నానం,ఉతికిన మెత్తటి దుస్తులు, శిశువు మలమూత్ర విసర్జన చేసినప్పుడల్లా తడి బట్టలు మార్చడం,పెంపుడు జంతువులకు దూరంగా ఉంచడం, మొదలు జాగ్రత్త పాటించాలని,బిడ్డకు సరిపడ పాలు తల్లి నుండి పొందడానికి తల్లి అదన బలానిచ్చే పోషకా హారాన్ని విధిగా తీసుకోవా లని,జ్వరం దగ్గు జలుబు ఉన్నచో బిడ్డకు తల్లి పాలు ఆపకుండా దగ్గర్లోని డాక్టర్లని నివారణ చర్యలకై సంప్రదించాలని, బిడ్డకు తల్లి ఎనిమిది నుండి పది సార్లు ,సుమారు రెండు గంటల వ్యవధిలో బిడ్డకు పాలు పడుతూ ,ఐదు నుండి పది సార్లు మూత్ర విసర్జన చేస్తూ , నెలకు 500 గ్రాములు పెరిగితే శిశువు ఆరోగ్య లక్షణాల్లో ఒకటని,శిశు వుల పెంపకం అమ్మకు ఒక కళ అని, డా:శ్రీగిరీష తల్లులకు సూచనలు ఇచ్చారని తెలిపారు .డిప్యూటీ హెచ్ఇ ఓ కొండయ్య, శ్రీనివాసులు, ఏఎన్ఎం కృష్ణమ్మ, సిహెచ్ఓ లావణ్య ఆశా కార్యకర్తలు గర్భిణీలు పాలిచ్చు తల్లులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు గ్రామస్తులకు అవగాహన

**10వ తరగతి విద్యార్థి జె. సంతోష్ నిరంతర గైర్హాజరీపై**

**పాఠశాల యజమాన్యం గృహ సందర్శన చేయించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్**



**కే.వి. పల్లి మన జన ప్రగతి ఆగస్టు 12 :-** 10వ తరగతి విద్యార్థి జె. సంతోష్ నిరంతర గైర్హాజరీపై పాఠశాల యజమాన్యం గృహ సందర్శన తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అవగాహనజిల్లా విద్యాశాఖాధికారి గారి ఆదేశాల మేరకు మరియు కే.వి. పల్లి ఏపీ మోడల్ స్కూల్ (ఆంగ్లమాధ్యమం) ప్రిన్సిపాల్ గారి సూచనల ప్రకారం, పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జె. సంతోష్ అనే విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రాకపోవడంపై ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ చెన్నూరి బాలాజీ (గణిత ఉపాధ్యాయులు) ప్రత్యేకావగాహన కార్యక్రమం నిర్వహించారు.జూన్, జూలై, ఆగస్టు నెలల హాజరు పట్టికలను పరిశీలించగా, విద్యార్థి జె. సంతోష్ పాఠశాలకు ఇప్పటి వరకూ 46 రోజులకు గాను కేవలం 9 రోజులు మాత్రమే హాజరు అవడం జరిగిందని స్పష్టం అయింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ చెన్నూరి బాలాజీ , కే.వి. పల్లి మండలం, "వగల్ల కొండ కింద పల్లి" గ్రామంలోని విద్యార్థి నివాసానికి స్వయంగా వెళ్లారు.ఈ సందర్శనలో విద్యార్థి తల్లిదండ్రులతో, పొరుగువారితో మరియు గ్రామస్థులతో మాట్లాడి చదువు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు.అవగాహన సదస్సులోనిప్రభుత్వ సంక్షేమ పథకాలు కుల, మత, సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం మరియు పాఠ్యపుస్తకాలను అందిస్తోంది.10వ తరగతి ప్రాముఖ్యత: విద్యార్థి జీవితంలో 10వ తరగతి అత్యంత కీలకమైన మైలురాయి. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఉన్నత విద్య అభ్యసించడానికి లేదా వృత్తి విద్యా కోర్సులు (ఒకేషనల్ కోర్స్ ) చేసి సొంత కాళ్లపై నిలబడటానికి అనేక అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఉపాధ్యాయుల వివరణకు స్పందించిన జె. సంతోష్ తల్లిదండ్రులు తమ పొరపాటును గ్రహించి, ఇకపై తమ కుమారుడిని ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతామని హామీ ఇచ్చారని ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలాజీ తెలిపారు .

# బొప్పాయి రైతులకు న్యాయమైన ధర కల్పిస్తాం

**రైల్వే కోడూరు మన జనప్రగతి ఆగస్టు 12 :-** రైల్వే కోడూరు మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ మారావారిపల్లెలో జరుగుతున్న బొప్పాయి హార్వెస్టింగ్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఐఏఎస్., పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి పంట దిగుబడి, మార్కెట్ ధరలు, విక్రయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం బొప్పాయి కిలో ధర రూ.16 నుంచి రూ.20 మధ్య కొనసాగుతోందని, మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సీజన్‌లో రైల్వే కోడూరు ప్రాంతంలో సుమారు 2.50 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేయగా, ఇప్పటికే 1.75 లక్షల టన్నుల వరకు హార్వెస్టింగ్ పూర్తయిందన్నారు. మరో 10 నుంచి 15 రోజుల్లో హార్వెస్టింగ్ పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.గతంలో ధరలు కిలో రూ.5 నుంచి రూ.6కు పడిపోయిన నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టామని, వ్యాపారులు, మధ్యవర్తులతో సమావేశాలు నిర్వహించి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. బొప్పాయి విత్తనాలు, మొక్కల ఖర్చు తగ్గించేందుకు వచ్చే సీజన్‌కు ముందే విత్తన సరఫరాదారులతో చర్చిస్తామని తెలిపారు.రైతులు స్వయంగా మార్కెటింగ్, గ్రేడింగ్, ఎగుమతులు చేసుకునేలా పంచాయతీకి ఒక రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులు మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కలెక్టర్ పర్యటనలో తహసీల్దార్ అమర్నాథ్‌తో పాటు ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై అవగాహన

**గుర్రంకొండ మన జనప్రగతి ఆగస్టు 12 :-** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు అన్నమయ్య జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సూచనల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుర్రం కొండ హాస్పిటల్, కృషి సంస్థ గుర్రం కొండ ఆధ్వర్యం లో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా ఐ. ఈ.సి (ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెన్ ) డాక్టర్ చైతన్య కుమార్ ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు రెండు నెలలు ప్రోగ్రాం హెచ్. ఐ.వి /ఎయిడ్స్ పైన పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా ప్రజల్లో విరివిగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన హెచ్. ఐ.వి ఎలా వస్తుంది, ఎలా రాదు రాకుండా ఎలా జాగ్రత్త పడాలి, ముఖ్యంగా యూత్ ని ఉద్దేశించి డ్రగ్ కీ ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పాలని, హెచ్. ఐ.వి పై పూర్తి అవగాహనా చాలా అవసరమని ఒకవేళ ఎచ్ ఐ వి వచ్చిన ఎక్కడ వైద్యం ఉంటుందని తెలపాలని అన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎచ్ ఐ వి కి ఉచిత సేవలు ఉన్నాయని అలాగే టోల్ ఫ్రీ నెంబర్ -1097,యాక్ట్ -2017 గురించి విషయాలు తెలపడం జరిగింది అలాగే ఐ. ఈ. సీ స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డా:చైతన్య కుమార్, డా:ఆయాషా, సి హెచ్ ఓ సీతారామయ్య, పిహెచ్‌సి సిబ్బంది, కృషి సంస్థ ప్రాజెక్ట్ ఏ ఎన్ ఎమ్ చంద్ర నాగమ్మ,ఓ ఆర్ డబ్ల్యూ నాగరాని మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌పై దాడి.. ఇద్దరిపై హత్యాయత్నం కేసు




**శ్రీకాళహస్తి మన జనప్రగతి ఆగస్టు 12 :-** శ్రీకాళహస్తి వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ రమణయ్యపై మంగళవారం దాడికి పాల్పడిన జితేంద్ర, శ్రీనివాస్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.రైల్వే స్టేషన్‌కు 100కు వచ్చిన సమాచారం మేరకు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ మార్గమధ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనను గుర్తించారు. గాయపడిన వారిని ఏరియా ఆసుపత్రికి తరలించి, వాహనాలకు తాళాలు వేసి స్టేషన్‌కు రావాలని సూచించగా శ్రీనివాస్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడినట్లు తెలిపారు. జితేంద్ర కూడా తోపులాటకు పాల్పడ్డాడని పేర్కొన్నారు.ఈ ఘటనకు గంజాయి సేవించడమే కారణం కాదని ఏఎస్పీ స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గంజాయి సేవించిన తర్వాత నెల రోజుల వరకు పరీక్షల్లో ఆనవాళ్లు కనిపించే అవకాశం ఉందన్నారు.గంజాయి నియంత్రణపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, ఇప్పటివరకు సుమారు 930 గంజాయి పరీక్షలు నిర్వహించగా 50 వరకు పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఏఎస్పీ తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**భయం గుప్పెట్లో స్థానిక ప్రజలు**

**విచారణ చేపట్టిన పోలీస్ బలగాలు**

**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 12:** గాలివీడు మండలంలోని బో రెడ్డి గారి పల్లి పంచాయతీ బక్కి రెడ్డి గారి పల్లెకు సమీపంలోని దేవరకొండ కనుమ వద్ద కోనంపేటకు వెళ్లే రహదారి పక్కన ఉన్న బావిలో ఒక ప్లాస్టిక్ సంచిలో మూట కట్టిన మృతదేహం స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసుల కథన మేరకు వివరాల్లోకి వెళితే దేవరకొండకు సమీపంలో గాలివీడు కోనంపేట రహదారికి ప్రక్కన ఉన్న బావిలో ఒక వ్యక్తిని చంపి సంచిలో మూట కట్టి పడేసినట్లు బావి యజమాని తమకు సమాచారం అందించారని లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణంరాజు నాయక్, ఎస్ఐ నరసింహారెడ్డిలు తెలిపారు. బావి యజమాని ఇచ్చిన సమాచారం మేరకు తాను సిబ్బంది అక్కడికి వెళ్లి బావిలో మూట కట్టిన మృతదేహాన్ని బయటికి తీశామని తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు



ఎక్కడో చంపి ఇక్కడికి తీసుకు వచ్చి సంచిలో మూట కట్టి ఆ మూటలో రాళ్లు పెట్టి బావిలోకి దిగేసి వెళ్లారని పేర్కొన్నారు. మృతునికి 50 సంవత్సరాల లోపు వయసు ఉంటుందని పచ్చని టీ షర్టు వేసుకున్నాడని టీ షర్టు పైన యుపి అనే అక్షరాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆయన డాగ్ స్క్వాడ ను కూడా రప్పించి పరిసరాలను పరిశీలింప చేశాడు. అయినప్పటికీ ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదు. మృతదేహాన్ని పరిశీలించి చూస్తే తలకు ఎక్కువగా గాయాలు అయినట్లు తెలుస్తున్నది. ఎక్కడో పట్టుకొని చంపేసి మృతదేహం ఆనవాళ్లు కూడా కనబడకుండా ఉండడం కోసం సంచిలో మూట కట్టుకొని తీసుకువచ్చి ఆ సంచిలో రాళ్లు వేసి బావిలో పడేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్ట్ నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దేవరకొండ ప్రాంతంలో గతంలో కూడా కొంతమందిని ఎక్కడో చంపి ఇక్కడికి తీసుకువచ్చి పడేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఇప్పటికే రెండు మూడు జరిగాయని తెలిపారు...

# యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ జీవోలను ధిక్కరించి నియామకాలు




**ఆ ఉద్యోగులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకరం కల్పించాలని అధికారుల ప్రయత్నాలు**

**యూనివర్సిటీలోని ఆప్కాస్ ఉద్యోగులు అడ్డుకుంటూ రిజిస్టర్ పద్మా కు ఫిర్యాదు**

**కడప, మన జనప్రగతి ఆగస్టు,12 :-**యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ యాక్ట్ 2 ఎఫ్ 1994 జీవోను ధిక్కరించి 300 మంది ఉద్యోగులను ఎలాంటి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా నియామకం జరిపారు, ప్రస్తుతం ధిక్కరించి యూనివర్సిటీ అధికారులు ఉద్యోగులకు పీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని ప్రయత్నాలు చేస్తుండడంతో వెంటనే నిలుపుదల చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 130 మంది పైగా ఆప్కాస్ ఉద్యోగులు బుధవారం రిజిస్టర్ పద్మాకు తమ గోడు వెలబుచ్చారు, ఆమెకు తమ సాధక బాధకాలపై వినతి పత్రం సమర్పించారు, యూనివర్సిటీ ఆప్కాస్ ఉద్యోగులు రాధాకృష్ణ ఆంజనేయులు తప్పెట చంద్రశేఖర్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు రమేష్ రెడ్డి అనేకమంది రిజిస్టర్ చాంబర్లో కలిసి తమ సాధపాతకాలు ఆమెకు వివరించారు, విశ్వవిద్యాలయంలో ఫైనల్స్ అనుమతి లేకుండానే ఉద్యోగాలు నియామకం జరిగిందని ఇక్కడ యూనివర్సిటీ అధికారులు తమ స్వయం ప్రతిపత్తిని కొనసాగిస్తున్నారని ఆప్కాస్ ఉద్యోగుల వెనక వచ్చిన వారికి కూడా టైం స్కేల్ నియామకం జరుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రస్తుతం యూనివర్సిటీలో ఉన్న టైం స్కేల్ డయల్ వేజి ఉద్యోగులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు యూనివర్సిటీ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని యూనివర్సిటీ ఆప్కాస్ ఉద్యోగులు ఆవేదనవ్యక్తం చేశారు, 2008లో చేరినప్పటికీ వెనక వచ్చిన ఉద్యోగాలను టైం స్కేల్ ఉద్యోగులుగా నియమిస్తూ వారికి పదోన్నతి కల్పిస్తూ నియమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రస్తుతం యూనివర్సిటీలో టైం స్కేల్ ఉద్యోగులకు ఉద్యోగులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యం వెంటనే ని గెలుపు తల చేయాలని పిలుపుదల చేయాలని యూనివర్సిటీ అధికారులను కోరారు, తమకు న్యాయం చేయని పక్షంలో చలో అమరావతి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆప్కాస్ ఉద్యోగులు తెలిపారు,

# ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 'మకుటం లేని మహారాజు' ఎవరు?




**స్టాంప్ వెండర్లు, స్టాంప్ రైటర్లపై పెత్తనం ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్**

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 12:-**ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్ వెండర్లు, స్టాంప్ రైటర్ల వ్యవహారాలపై ఓ వ్యక్తి పెత్తనం సాగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. కార్యాలయంలో జరిగే పలు వ్యవహారాల్లో ఆయన ప్రభావం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.రిజిస్ట్రేషన్లు, స్టాంపుల విక్రయాలు, డాక్యుమెంట్ రైటింగ్ తదితర వ్యవహారాల్లో ఓ సీనియర్ స్టాంప్ రైటర్ పాత్రపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయంలో కొన్ని పనులు ఆయన ప్రమేయం లేకుండా ముందుకు సాగవనే ఆరోపణలు కొందరు వినియోగదారులు, స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.**అధికారుల కంటే బయటి వ్యక్తుల ప్రభావమే ఎక్కువా?** ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా.. స్టాంప్ వెండర్లు, స్టాంప్ రైటర్లు ఎవరితో ఎలా వ్యవహరించాలి? డాక్యుమెంట్ల విషయంలో ఎంత మొత్తాలు వసూలు చేయాలి? వంటి అంశాల్లో కొందరు అనధికారికంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ కాలేదు. దీంతో సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.**రికార్డులు, సీసీ కెమెరాలపై దృష్టి సారించాలి** కార్యాలయంలోని సీసీ కెమెరా ఫుటేజీలు, స్టాంప్ విక్రయాల రికార్డులు, డాక్యుమెంట్ రైటర్ల కార్యకలాపాలు, సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది. స్టాంప్ వెండర్లు, స్టాంప్ రైటర్ల లైసెన్సులు, అనుమతులు, కార్యాలయ కార్యకలాపాల్లో వారి జోక్యం ఎంతవరకు ఉందన్న అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.ఆరోపణలు నిజమా? లేక అపోహలేనా? అన్నది అధికారిక విచారణతోనే తేలాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వివరణను కూడా నమోదు చేసి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారా? 'మకుటం లేని మహారాజు'గా ప్రచారంలో ఉన్న వ్యక్తి ప్రభావం ఎంతవరకు ఉందో విచారణలో తేలుతుందా? అన్నది వేచి చూడాలి.

# కుక్క కాటుకు గురి కావద్దు: ప్రిన్సిపల్ ఉషశ్రీ




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:-** కుక్కల పట్ల అప్రమత్తంగా ఉంటూ కుక్క కాటుకు గురి కావద్దని స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఉషశ్రీ అన్నారు.కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 జువాలజీ శాఖ ఆధ్వర్యంలో కుక్క కాట్ల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కుక్క కాటు వల్ల రాబిస్ అనే ప్రాణాంతక వ్యాధి వస్తుందని సరైన సమయంలో టీకా వేయించుకోవడం ద్వారా నివారించవచ్చు అన్నారు. విద్యార్థులు వీధి కుక్కలకు దూరంగా ఉండటంతో పాటు వాటి గురించి అధికారులకు తెలియజేయాలన్నారు. కుక్కలపై రాళ్లు వేయడం లాంటివి మానుకోవాలన్నారు. కుక్కల దాడిలో గాయపడితే వెంటనే వైద్యులను సంప్రదించి యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సాధిక్ భాష, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు జనార్ధన్, కుమార్ రాజా, రాజారెడ్డి, పిడి తేజేంద్ర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే పోలీసు పోలీస్ శాఖ లక్ష్యం: వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 12:-** మహిళల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యమని వేంపల్లి ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. స్థానిక రాయచోటి బైపాస్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో బుధవారం మహిళల భద్రత పై ఎస్సై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి నులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా తమ దృష్టికి తేవాలన్నారు. మహి ళల భద్రత కోసం పోలీస్ శాఖ కఠినమైన చట్టాలను తీసుకొ చ్చిందని వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174